## బచ్చన్న పేటలో భారీగా గంజాయి పట్టివేత



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 02 జూన్, 2026 | పేజీలు :08












# ముగిసిన సరస్వతీ అంత్య పుష్కరాలు

మెయిన్‌లో ...









# పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ప్రభుత్వం

## రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**ప్రజాపక్షం/కాటారం/మహదేవపూర్:**ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంత్రి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఇందిరమ్మ ఇళ్లను,నూతన గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భండా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఈ పంచాయితీ భవనం ద్వారా ప్రజలకు రిపాలనా సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పనలో ఎలాంటి లోటు ఉండదని స్పష్టం చేసారు.గ్రామాల అభివృద్ధేప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రభుత్వసంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,గృహనిర్మాణ శాఖ పిడి లోకిలాల్,ఇతర అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్‌లో ప్రజాపలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కాటారంచమహాదేవపూర్,మల్హార్,మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజరు పత్రాలు అందించారు.లబ్ధిదారులు ఎంపిక పూర్తి పారదర్శకంగా జుగుతుందని ప్రజలు దళారులను నమ్మిమోసపోవద్దని సూచించారు.మంఊరైన లబ్ధిదారులు 45 రోజులలో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో అర్హులకు లబ్ధిరగలేదని ఈ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,రేషన్ కార్డులు,సన్న బియ్యం,అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తూ ఎన్నికల హామిలో భాగంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు.రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు అందించామనితెలిపారు.మహిళలకు బస్లు అధిపతులు చేయాలని యోచిస్తున్నామని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్దిదారులు 45 రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.మూడి విడతలుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని పర్తి పారదర్శకంగా 360 డిగ్రీల కోణంలో ఏఐ టెక్నాలజీ ద్వారా లబ్దిదారుల విచారణ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అన్నారు.ఇందిర మహిళా సంఘాల లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాల అందజేసి నిర్మాణం పూర్తి చేసేలా ప్రభుత్వం ఏర్పాటు అందజేస్తుందని ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి,గృహ నిర్మాణ పిడి లోకిలాల్,ఆర్డి రవిందర్,ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి,ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యుడు దండు రమేష్,గ్రందాలయ చైర్మెణ కోట రాజబాబు,మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుమల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ నిరుపేద కుటుంబ కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడం జరుగుతోందని అన్నారు.నూతన గృహ ప్రవేశం చేసిన కటుంబాలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి ,వివిధ శాఖల అధికారులు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు,సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,ఉప సర్పంచ్ శ్రీజ,పిఎసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకుడు కట్కం అశోక్,వామన్ రావు,వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

ఇందిరమ్మలబ్ధిదారుల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఇందిర్మ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎండి ఇర్షాద్ అహ్మద్,కూరతోట కృష్ణమూర్తి,నల్లబూగ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ ఎంపిడిఒ కార్యాలయంలో అటెండర్ల బదిలీలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల అభివృద్ధి అధికారి(ఎంపిడిఓ) కార్యాలయంలో ఇద్దరు అటెండర్ల బదిలీలు జరిగాయి. ఎంపిడిఒ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్ బదిలీపై నర్సంపేట ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్ళగా, ఆయన స్థానంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ఆకుల కుమారస్వామి బదిలీపై నెక్కొండకు వచ్చారు. అలాగే కార్యాలయంలో పనిచేస్తున్న చరణ్‌ను రెడ్లవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ చేయగా, ఆయన స్థానంలో నర్సంపేట ఎంపిడిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ పాషాను బదిలీపై నియమించేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు ఎంపిడిఓ యాసం లావణ్య తెలిపారు. బదిలీలతో కార్యాలయ పనులు మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిడబ్ల్యుఎంసి అడిషనల్ కమిషనర్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా హన్మకొండ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా జిడబ్ల్యూఎంసి అడిషనల్ కమిషనర్‌గా బదిలీ అయిన ఇసంపెల్లి జోనా సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్, జిడబ్ల్యూఎంసి ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇసంపెల్లి జోనాకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. నగరాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారలో చొరవతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2026 పోస్టర్ ఆవిష్కరణ

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/వరంగల్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2026 గోడపత్రిక (పోస్టర్)ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, హనుమకొండ,వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్య శారదలతో కలసి కుడా కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యం వల్ల ఏర్పడుతున్న దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ర్యాలీలు, వీధి నాటకాలు, చర్చా వేదికలు, అవగాహన సదస్సులు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించాలని సూచించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ఏక వినియోగ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, వాటికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, గాజు, స్టీల్ బాటిళ్లు, విస్తర్లు వంటి సహజసిద్ధమైన, పునర్వినియోగ ఉత్పత్తులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన, హరితమైన పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్, జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జోనల్ ప్రయోగశాల పర్యావరణ శాస్త్రవేత్త జీమూత వాహన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ జనగామ:**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జగనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిపి పరిశీలించారు. ఏర్పాట్లకు సంబందించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ సభా ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేయాలని, సభా ప్రాంగణం, వేధిక, అతిథులు కూర్చునే విధంగా ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్యం, భద్రత అంశాలపై దృష్టి పెట్టాలని చెబతూ వాటిని పరిశీలించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ప్రజా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతు సమర్ధవంతంగా నిర్వయించి, వేడుకలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. మంగళవారం ఉదయం 7.45 గంటలకు ముఖ్యఅతిధి, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అమరవీరుల స్థూపానికి నివాళ్లు అర్పించి 8 గంటలకు జెండావిష్కరణ చేస్తారన్నారు. అనంతరం పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరిస్తారని, 8.10 నుండి 8.30 గంటల వరకు జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగం ఉంటుందన్నారు. 8.30 నుండి 8.45 గంటల వరకు వివిధ పాఠశాలల విద్యార్ధినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, 8.45 గంటల నుండి 9 గంటల వరకు బహుమతుల పంపినీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతిథులు పాల్గొనాలన్నారు.

**నేడు జివై గిరి 24వ వర్ధంతి**

ప్రజా కవి,అభ్యుదయ రచయిత జివై గిరి 24వ వర్ధంతి మంగళవారం జనగామలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జరగనుందని ఆ పార్టీ జనగామ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య తెలిపారు. ఈ వర్ధంతి సభకు జనగామ మాజీ ఎమ్మెల్యే సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆదిసాయన్న, ఆకుల శ్రీనివాస్, జివై గిరి ఫైండేషన్ నిర్వాహఖులు జి కృష్ణతో పాలు పలువురు హాజరు కానున్నారన్నారు. ప్రజా కవిగా, అభ్యుదయ రచయితగా, కమ్యూనిస్టు నాయకుడిగా జివై గిరి అనేక సేవలు అందించారని కొనియాడారు. 24వ వర్ధంతి కార్యక్రమానికి జయప్రదం చేయాలని కోరారు.

# గ్రామ గ్రామాన ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, ఉద్యమకారులకు నేడు (మంగళవారం) నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడకులను ఘనంగా నిర్వహించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం భాగస్వాములైన ఉద్యమకారులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నవతరం, యువతరానికి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రం, గ్రామాల్లో, పట్టణాల్లో, మున్సిపాలిటీ పరిధిలో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.

# ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వం



**ప్రజాపక్షం / నర్సంపేట :** భారత ప్రజలపై బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మోయలేని భారాలు మోపుతూ , ప్రజలను మరింత ఆర్థికంగా వెనుకబడేలా చేస్తున్నదని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు . ఎంసిపిఐ (యు) కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం నర్సంపేట తహసిల్దార్ కు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ,ప్రజలపై మోపిన పెట్రోల్ , డీజిల్ ధరల భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట తాహాశీల్దార్ కు ఆయన వినతిపత్రం అందజేశారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని మరోవైపు నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు . మరోవైపు కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు . ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేకుండా ప్రజల కష్టాలను వివరిస్తే ప్రజా ద్రోహులుగా ముద్ర వేస్తూ ఎన్ఐఏ , ఉపా వంటి చట్టాలను ప్రయోగిస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందన్నారు .ఇలాంటి చర్యలను ప్రజానీకం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ఇకనైనా మేల్కొని ప్రజా ఉద్యమాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు .

# ప్రతిష్టాత్మక 11వ గవర్నెన్స్ నౌ పిఎస్ యూ ఐటి అవార్డు సాధించిన ఎన్‌పిడిసిఎల్



ప్రజాపక్షం/హనుమకొండ : డిజిటల్ విద్యుత్ సేవల విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల అమలు, వినియోగదారులకు నాణ్యమైన సేవల అందింపులో విశేష కృషికి గాను తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ దేశ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన 11వ గవర్నెన్స్ నౌ పీఎస్ యూ ఐటీ అవార్డు దక్కిందని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , ఇంధన శాఖా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ మార్గదర్శకత్వం లో ఈ అవార్డు కైవసం చేసుకున్నామని చెప్పారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో మే 29న జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అవార్డుల ప్రదానోత్సవంలో సంస్థకు ప్రతిష్టాత్మక గవర్నెన్స్ నౌ 11వ ఇండియా పీఎస్ యూ ఐటీ అవార్డు ను ఎన్పీడీసీఎల్ నుంచి కంపెనీ సెక్రటరీ కే. వెంకటేశం, జియం (ఐటి )శ్రీనివాస్ అందుకున్నారు. అందుకున్న అవార్డును సోమవారం హన్మకొండ నక్కలగుట్ట ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్లు, సి.ఈ లు , సీజియలు ఈ అవార్డు ను సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థ "సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, డిజిటల్ పరివర్తన వైపు అడుగులు వేస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని ప్రదానం చేయడం జరిగిందని చెప్పారు . ముఖ్యంగా సూపర్వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (ఎస్‌ఈఏడీఏ), జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్), అవుటేజ్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఓఎమ్ఎస్) వంటి ఆధునిక వ్యవస్థల అమలు ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థను స్మార్ట్ గ్రిడ్ దిశగా తీసుకెళ్తున్నందుకు సంస్థకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలోని 18 జిల్లాలలో సుమారు 72 లక్షల మంది వినియోగదారులకు సేవలందిస్తూ, సంస్థ అమలు చేస్తున్న డిజిటల్ వ్యవస్థల ద్వారా విద్యుత్ అంతరాయాలను క్షణాల్లో గుర్తించడం, లోపాలను వేగంగా సరిచేయడం, వినియోగదారులకు ముందస్తు సమాచారం అందించడం, విద్యుత్ నష్టాలను తగ్గించడం వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తోందని వ్యక్తం చేశారు. అలాగే ఓఎమ్ఎస్ ద్వారా విద్యుత్ అంతరాయాలపై వినియోగదారులకు ఎస్ఎంఎస్, వాట్సప్, మొబైల్ యాప్ ద్వారా ముందస్తు సమాచారాన్ని వినియోగదారులకు అందించే సౌకర్యం కల్పించబడుతోందన్నారు.ఈ డిజిటల్ మార్పుల ఫలితంగా ఫాల్ట్ రీస్టోరేషన్ సమయం గంటల నుండి నిమిషాలకు తగ్గడం, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెరగడం, ఎటి అండ్ సీ నష్టాలు తగ్గడం, విద్యుత్ సరఫరా విశ్వసనీయత మెరుగుపడడం వంటి ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్ కార్యాచరణ ప్రాంతంలో ఎస్‌ఈఏడీఏ, జీఐఎస్ ,ఓఎమ్ఎస్ ఏక కాల అమలుతో తెలంగాణ విద్యుత్ రంగం చరిత్రలో అత్యంత పరిణామాత్మక మౌలిక సదుపాయాల ఆధునీకరణలో ఒకటిగా ఖచ్చితంగా నిలుస్తుందని ఉద్ఘాటించారు . అలాగే 2030 నాటికి దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ విద్యుత్ పంపిణీ సం స్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సంస్థ ముందుకు సాగుతోందని, ఈ జాతీయ అవార్డు గౌరవం అన్నారు . వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు , గృహ వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను కట్టుబడి ఉన్నామన్నా రు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రా వు, వి. తిరుపతి రెడ్డి, టి.మధుసూదన్, సి . ప్రభాకర్ సి.ఈ లు కె . తిరుమల్ రావు, రాజు చౌహాన్ , జా యింట్ సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల అంతిమ సంస్కారాల కోసం ప్రత్యేక వసతులు



ప్రజాపక్షం/హనుమకొండ: సుదూర ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం వరంగల్ మహానగరానికి వచ్చి కిరాయి ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయిన సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమస్యను గుర్తించిన అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనితా రెడ్డి విషయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సమస్యను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్,కుడా సంబంధిత అధికారులతో కలిసి పద్మాక్షి శివ ముక్తి ధామ్ స్థలాన్ని పరిశీలించారు. నిరుపేదలు, వలస కార్మిక కుటుంబాలు తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు.పుల్లూరి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ప్రముఖ సామాజిక సేవావేత్త అనితా రెడ్డి, పలువురు స్వచ్ఛంద సేవకులు పాల్గొని తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు.ప్రజల అవసరాలను గుర్తించి మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ వసతులు అందుబాటులోకి వస్తే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరట కలుగుతుందని, తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చెరువు పూడిక తీత పనులు ప్రారంభం

ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని చెప్పల్, తుర్తి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ సుధాకర్ చెరువు పుడిక తీత పనులు ప్రారంభించారు. చెరువు పుడిక పనులను ఏషియన్ పెయింట్ సిఎస్ఆర్ నిధులనుండి అంబుజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి. సోమవారం అంబుజా ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి గ్రామ సర్పంచ్ సుధాకర్ చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. ఈ పన్నుల్లో చెరువులో నుండి మట్టిని రైతుల పంట పొలాలకు ఎరువుగా వేసుకోవచ్చు అంతేగాక కట్ట వెడల్పు పనులు చెరువు లోతుగా ఏర్పడి నీరు నిలిచె అవకాశం ఉంది. ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు ఈ పుడిక తీత పనులను చేపట్టారు. ఈ ప నులు పూర్తయితే గ్రామస్తులకు రైతులకు పశువులకు నీటి కొరత ఉండదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. చెరువుల అభివృద్ధి కోసం అంబుజా ఫౌండేషన్ విశేషంగా కృషి చేస్తుందని ఉప సర్పంచ్ కృష్ణ గౌడ్, వార్డు సభ్యులు శాంతి సత్యనారాయణ, అనిల్ కుమార్, లక్ష్మీ, మల్లయ్య, విజయ లక్ష్మి, భాస్కర్, రాములు, చంద్రయ్య, శివకళ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరిసేందుకు ఆలయ నిర్మాణం అవసరం

ప్రజాపక్షం/శివ్వంపేట : ఆధ్యాత్మిక వాతావరణం వెల్లు విరిసేందుకు ఆలయ నిర్మాణాలు ఎంతో అవసరమని శివ్వంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి రూ. 50వేల విరాళాన్ని ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మహేశ్‌గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసంపల్లి అరవింద్‌గౌడ్, రాయిని రాజు, న గ్యారి భానుప్రసాద్, నాగరాజు ఉన్నారు.

# జెఇఇ అడ్వాన్స్ డ్ ఫలితాలలో ఎస్ఆర్ ప్రభంజనం






ప్రజాపక్షం/హనుమకొండ : దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జేఈఈ అడ్వాన్స్ డ్ 2026 ప్రవేశానికి సోమవారం వెలువడిన ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించి జాతీయ స్థాయిలో ఎస్ ఆర్ విజయ పథాన్ని మరోసారి ఎగురవేసారు. జేఈఈ అడ్వాన్స్ డ్ 2026 ప్రవేశ పరీక్షలో ఎస్ ఆర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అన్ని కేటగిరీలు కలిపి జాతీయ స్థాయిలో పి. శ్రీచరణ్ (నెం.266189046) 2వ ర్యాంకు, ఎస్. మైత్రేయి (నెం. 266189038) 23వ ర్యాంకు, డి. ఇసాక్ (నెం.266184003) 27వ ర్యాంకు , పి. గౌరీ సత్యసాయి స్వరూప్ (నెం. 266134043) 88వ ర్యాంకు, బి. జీవన శ్రీ 134, ఎన్.నిత్యాంత్ రెడ్డి 152,ఏ.పూనం ముకింద్ 158,ఏ.వైష్ణవి 182, వై. శ్రీవర్ధన్ 203,బి.రాఘవేందర్ 209,కె.అభినవ్ 281,ఎం.జస్వంత్ 311 ర్యాంకు సాధించి ఎస్ఆర్ కీర్తి ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టారు. వీటితో పాటు ఓపెన్, అన్ని కేటగిరీలు కలిపి జాతీయ స్థాయిలో వరుసగా 2, 23, 27, 88, 134, 152, 158, 182, 203, 209, 281, 311, 349, 386, 399, 430, 438, 486, 521, 683, 690, 705, 820, 830, 917, 919,952,970, 986 లాంటి ఎన్నో ర్యాంకులు సాధించారు.జేఈఈ అడ్వాన్స్ డ్ లో విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి భవిష్యత్ లో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తీకరించారు. గత 50 సంవత్సరాలలో పటిష్టమైన ప్రణాళికలతో హైస్కూల్, జూనియర్ కాలేజీ, ఎంసెట్, ఐఐటిలలో విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న తమ విద్యార్థులు ఈ సంవత్సరం ఐపీఈ, జేఈఈ మెయిన్స్, టీజీ ఎప్ సెట్ లో కూడా విశిష్టమైన మార్కులు, స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.తమ సంస్థలలో విద్యనభ్యసించినవారు దేశ, విదేశాలలో వేలమంది ఉన్నారని తెలుపుటకు సంతోషిస్తున్నామని తెలిపారు.

# ఎంపి సహకారంతో సిఎంఆర్ చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/ నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సోమవారం రోజున స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నస్కల్ గ్రామంలోని నలుగురు బాధితులకు బిజెపి కార్యకర్తలు సీఎంఆర్ చెక్కులను అందజేశారు. పోతన శంకరయ్య 40,500, అకుల రమేష్ గౌడ్ 21000, బక్కన్న గారి చంద్ర గౌడ్ 15 000, మేదరి శ్యామల 8500, చెక్కులను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృషి ఫలితంగా చెక్కులు రావడం జరిగిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తీగల శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, పోలు పెద్ద శ్రీనివాస్, తీగల స్వామి గౌడ్, పోలు శ్రీనివాస్, కురుమ నరేష్, పోతన రాజు, తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఇఒ) బదిలీ

ప్రజాపక్షం/పాపన్నపేట: పాపన్నపేట మండల పరిధిలో నీ వ్యవసాయ విస్తరణ అధికారులు నలుగురు బదిలీ అయినట్లు పాపన్నపేట మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాపన్నపేట క్లస్టర్ గా పనిచేసిన రజిత మండలానికి బదిలీ కాగా ఆమె స్థానంలో సిహెచ్ సంతోష్ కుమార్ నియామకమయ్యారు. కొత్తపల్లి క్లస్టర్ గా పనిచేసిన జనార్ధన్ నార్సింగ్ మండలానికి బదిలీ కాగా వారి స్థానంలో నర్సింలు బాధ్యతలు చేపట్టారు. చికోడ్ క్లస్టర్ గా పనిచేసిన నాగరాజ్ సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు వీరి స్థానంలో జ్యోతిలక్ష్మి నియామకమయ్యారు. నాగ్సన్‌పల్లి క్లస్టర్ గా పనిచేసిన అభిలాష్ తూప్రాన్ మండలానికి బదిలీపై వెళ్లగా అతని స్థానంలో ఆస్మా నూతనంగా వచ్చారు. నూతనంగా మండలంలోని వివిధ క్లస్టర్లోకి విచ్చేసిన ఏ.ఈ.ఓ లు సిద్దిపేట జిల్లా నుంచి వచ్చారు. పాపన్నపేట మండలంలో ఏఈఓ లు ఏడున్నర సంవత్సరాలు గా పని చేసే రైతుల మన్ననలు పొందారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

## సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్

ప్రజాపక్షం/కొడిపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను కొడిపల్లి సర్పంచ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు, జిల్లా ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. సోమవారం మండల కేంద్రం లోని కొడిపల్లిలో గ్రామానికి చెందిన వంజరి బిక్షపతి, బంజ చంద్రకళ, ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ 3500 ఇండ్లు ఇచ్చి నిరుపేదల ఇంటికలను సాకారం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొడిపల్లి ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రాగుల భూమయ్య పటేల్, వార్డ్ మెంబర్ సింగూరి దేవేందర్, లక్ష్మీ శరత్, రిటైర్డ్ టీచర్ పుండరీకం గౌడ్, నాయకులు ఓబలాషి సత్యనారాయణ గౌడ్, రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ హైమద్, పంచాయితీ నగేష్ కారోబర్ ఎల్లం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పశువు వైద్యాధికారి డిప్యూటేషన్ పొడిగించాలని వినతి

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంలోని పశు వైద్య శాలలో పశువైద్యాధికారి మణికుమార్, డిప్యూటేషన్ పొడిగించాలని కోరుతూ గ్రామ రైతులు సోమవారం గ్రామ సర్పంచ్ నరేందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. డాక్టర్ మణికుమార్ విధుల పట్ల నిబద్ధతతో బాధ్యతయుతంగా పనిచేస్తూ పశు వైద్య సేవల పై రైతులలో విశ్వాసాన్ని పెంపొందించారు. కాబట్టి పశు పాలక రైతుల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని డిప్యూటేషన్ ను పొడగించాలని గ్రామ రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గేరిగంటి బాబు, వార్డు సభ్యులు దుర్గయ్య, రైతులు పెంటయ్య, సత్యనారాయణ, వెంకటేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి గ్రామపంచాయతీ లో సోమవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో భీమదేవరపల్లి గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని యువత తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు గ్రామంలోని బెల్ట్ షాపులని బంద్ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేయడమైనది. ఈ యొక్క సమావేశంలో సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య ,కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, పోలు అశోక్, సాగంటి వెంకటేశ్వర్లు ,బొల్లంపల్లి శ్యామ్, విజయ, సంధ్య పాల్గొన్నారు.

## తడిచెత్త పొడి చెత్త బుట్టలను ఉపయోగించాలి

**ప్రజాపక్షం / వేలేరు :** తడిచెత్త పొడిచేత్త బుట్టలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.సోమవారం వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతిఒక్కరూ పలు రకాల చెత్త బుట్టలలో తడిచెత్త,పొడి చెత్త,వేరే ఇతర చెత్తను వివిధ బుట్టలలో వేయాలని సూచించారు ఇలా తడిచెత్త పొడి చెత్త వేయడం వలన కంపోస్టు ఎరువులను తయారీకి ఉపయోగిం వచ్చునని తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్, కారదర్శి సంపత్ వార్డు సభ్యులు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారి డాక్టర్ రణధీర్‌రెడ్డి సేవలు



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలో పశువైద్యాధికారి డాక్టర్ నోముల రణధీర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని సర్పంచ్‌లు జోడుముంతల కిరణ్,హనుమకొండ మనోజ్‌కుమార్‌లు అన్నారు.సోమవారం వేలేరు మండలకేంద్రలోని పశువైద్యశాలలో దాదాపుగా 15 సంవత్సరాలుగా సేవలు చేసిన ఆయన ప్రభుత్వ సాధారణ బదిలీలలో బాగంగా వేలేరు నుండి కరీమ్‌నగర్ జిల్లా సైదాపూర్ మండలానికి బదిలీ ఐన సంధర్భంగా పలువురు నేతలు,రైతులు యువకులు ఆయనకు ఘనంగా పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానం చేసి కన్నీటి పర్యంతమయ్యారు.ఈసంధర్బంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రతీఒక్క రైతును ఆప్యాయంగా పలకరించి వారి యొక్క యోగక్షేమాలను అడిగి పశువులకు చికిత్సను అందించి దాదాపుగా గ్రామాలలో వేలాది పాడి సంపదను పెంపొందింపచేశారని కొనియాడారు ఈయన తదనంతరం గ్రామాలలోని పాడి పశువుల పరిస్థితి ఏమౌతోందనే ప్రశ్న తలెత్తుతోందని అంటున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు జోడుముంతల కిరణ్, హనుమకొండ మనోజ్, మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్, ఆదరి చిన వెంకన్న, పాద్య అమర్‌సింగ్ పాల్గొన్నారు.

# షైన్ స్టూడియో బ్యానర్‌పై సినిమా చిత్రీకరణ

**ప్రజాపక్షం/వెంకట్టాపూర్ :** షైన్ స్టూడియో బ్యానర్ పై రూపొందుతున్న ప్రొడక్షన్ నెం. 2 సినిమాను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంలో సోమవారం మంత్రి సీతక్క తనయుడు సూర్య, రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు ముఖ్యఅతిథులుగా హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ములుగు జిల్లా ప్రాంతంలో షైన్ స్టూడియోస్ బ్యానర్ పై సినిమాను చిత్రీకరించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లా ప్రాంతంలో పుణ్య, పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని వారు పేర్కొన్నారు. సమాజానికి చక్కటి సందేశాన్నిచ్చే సినిమాను ములుగు జిల్లా ప్రాంతంలో తీయడం సంతోషించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. అనంతరం వారు సినిమా యూనిట్ బృందంతో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు చిత్ర యూనిట్ సభ్యులతో పాటు అతిధులకు స్వామివారి ఆశీర్వచనాలను,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, ప్రొడ్యూసర్ వేణు యాదవ్, హీరో అజయ్, మూవీ డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్, కో డైరెక్టర్ ఆర్య అరవింద్, లిరిక్స్ రైటర్ రాజ్ కుమార్, మూవీ ఎడిటర్ యూనిక్, డిఓపి తరుణ్, అసిస్టెంట్ డైరెక్టర్ లోకేష్, ప్రొడక్షన్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్, సిద్దు, రఘు, రాహుల్, రఘుపతి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



# జెఇఇ అడ్వాన్స్డ్ ఫలితాలలో మోషన్ విద్యార్థుల ప్రభంజనం

### మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** జేఈఈ అడ్వాన్స్ 2026 ఫలితాలలో హన్మకొండ రాజస్థాన్ కోటా మోషన్ కాలేజీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ లు సాధించిన్నట్లు మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. దేవాన్ష్ చౌహాన్ అల్ ఇండియా ర్యాంక్ 2513 (హల్ టికెట్ నెంబర్ 266136364), బిట్ల హాసని అల్ ఇండియా ర్యాంక్ 3267 (హల్ టికెట్ నెంబర్ 266189265) సాధించినట్లు వేణు గోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కాలేజీ యాజమాన్యం శాలువా, పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు. జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంక్ లు సాధించడానికి తోడ్పడిన అధ్యాపకులకు, ప్రిన్సిపాల్ కు, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ మారపల్లి సమ్మయ్య, కాలేజీ సిబ్బంది సుమన్, మౌనిక, ఉమ, మధు, వంశీ కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# సాయిపేట గ్రామంలో ఆకస్మికంగా పర్యటించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్బంగా గ్రామంలో ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైన్ లేక మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో వెంటనే సైడ్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గ్రామ సర్పంచ్ కు సూచించారు. డ్రైనేజి నిర్మాణానికి 15లక్షలు మంజూరు ఇస్తానని అతి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం మంజూరు అయిందని అన్నారు. త్వరలోనే రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సాయిపేట గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి నాగరాజు, ఉప సర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో రాణిస్తే గుర్తింపుతో పాటు రివార్డులు వస్తాయి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** విధి నిర్వహణలో రాణించే సిబ్బంది శాఖపరమైన గుర్తింపుతో పాటు రివార్డులు వస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బంది సూచించారు. వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ సిబ్బంది శాఖపరమైన సమస్యలపై పోలీస్ అధికారులు ఏర్పాటు చేసిన దర్బార్ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నీజాయితోతో పనిచేయాలని, శిక్షణ సమయంలో నేర్చుకున్నదే కోనసాగించాలని, ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులని, కావున పోలీసులు చేసే ప్రతి పని ప్రజలు గమనిస్తారని, అదే విధంగా ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం అధికంగా వుందని. దీని కారణంగా పోలీసులు తప్పు చేసిన, చేయకున్న సోషల్ మీడియా ద్వారా పోలీసుల వ్యతిరేకంగా ప్రచారం జరుగుతుందని. మీకు ఎద్దైన శాఖపరమైన లేక వ్యక్తిగత సమస్యలు వుంటే తన దృష్టి రావాలని, వీలైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతం ఖైదీల ఎస్కాట్, ఇంక్రీమెంట్లు, విశ్రాంతి గదులతో పాటు పలు శాఖపరమైన సమస్యలు పోలీస్ సిబ్బంది పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుక వెళ్ళారు. ఈ సమావేశంలో అదనపు డిసిపిలు రవి, సూపరింటెండెంట్లు యాకుబ్ బాబా, సంధ్య, వహిద్ పాషా, గిరితో పాటు ఆర్.ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి మంచి జీవితం సాగించాలి

### హసన్ పర్తి సీఐ మహేందర్

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** నేర ప్రవృత్తికి స్వస్తి పలికి మంచి జీవితం సాగించాలని హసన్ పర్తి సీఐ సూచించారు.సమాజ శాంతి భద్రతలు కాపాడటానికై రౌడీ షీటర్లలో మార్పు తీసుకురావడానికి లక్ష్యంగా హసన్ పర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ.మహేందర్ పోలీసుస్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ నేర ప్రవృత్తికి స్వస్తి పలికి మంచి జీవితం సాగించాలని తెలిపారు. భవిష్యత్తులో నేరాలలో పాల్గొంటే జీవితాంతం వరకు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికత సహాయంతో రౌడీ షీటర్లపై పోలీసులు నిరంతరం నిగ్రహం ఉంచుతారని గుర్తుచేశారు.పదేళ్లపాటు ఏ నేరం చేయక సత్ప్రవర్తనతోమెలిగితే రౌడీషీట్ ఎత్తి వేస్తామని, తెలిపారు.కుటుంబ సమేతంగా సజీవ జీవితం సాగించి, సమాజంలో గుర్తింపు పొందాలని పిలుపు నిచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని, పిల్లల చదువులకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో [18] మంది రౌడీ షీటర్లు పాల్గొని, భవిష్యత్తులో ఇకపై ఎలాంటి నేరాలకు పాల్పడ బోమనిసత్ప్రవర్తనతో ఉంటామని హామీ ఇచ్చారు.

## కూరపాటి వెంకటనారాయణకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నేతలు పద్మశాలి కుల బాంధవుడైన కూరపాటి వెంకటనారాయణకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు అకాడమీ చైరమ్నా నియమించడను ఆశిస్తూ సన్మానించారు. మార్కండేయుని చిత్రపటాన్ని అందజేసి చేనేత కండువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పద్మశాలి కులస్తుల అభ్యున్నతికో సం అహర్నిశలు కృషి చేస్తానని, గత ప్రభుత్వం తెలుగు అకాడమీ ని పట్టించుకోలేదని దానికి తిరిగి పూర్వవైభవం తీసుకొస్తానని ధీ మా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశా లి సంఘం హనుమకొండ జిల్లా బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షు లు వడ్నాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శి వెంగళ వేణుగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రం కోటేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు న ల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## బదిలీ నేపథ్యంలో వెటర్నరీ డాక్టర్ మాలతికి ఆత్మీయ వీడ్కోలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని పశువైద్యశాలలో గత 8 సంవత్సరాలుగా పశువైద్య అధికారిణిగా సేవలందించిన డాక్టర్ మాలతి హనుమకొండకు బదిలీ కావడంతో ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా కొప్పూరు గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి, ఉపసర్పంచ్ మిరియాల రాణి రాజు,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.డాక్టర్ మాలతి మాట్లాడుతూ, భీమదేవరపల్లి మ ండల రైతులు తనకు అందించిన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్‌డిఒకు సిపిఐ నాయకుల శుభాకాంక్షలు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నూతనంగా హనుమకొండ జిల్లా ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ ను సిపిఐ నాయకులు మర్యాదపూర్వక కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకట్రాజం, కొట్టే పాక రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలోనే పిల్లలకు పౌష్టికాహారం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** అంగన్వాడి కేంద్రాలలోనే పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని సర్పంచ్ పులి సమ్మయ్య అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మాపూర్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు బౌల్స్, గ్లాసులు ఎర్ర నరేష్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో మంచి పౌష్టికాహారంతో పాటు మంచి విద్యను కూడా అందించడం జరుగుతుందని కావున పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెండ్లి యాదగిరి, వార్డు మెంబర్లు గుండె రాజు, పులి రాజు, అంగన్వాడి కార్యకర్తలు సరిత, యాదమ్మ, ఆశ వర్కర్ అనిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల గోస తీరేదెన్నడు ?

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** తమ పదవీకాలంలో చేసిన అబివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం కార్యాలయాన్ని ముట్టడికి పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లను దేవరుప్పుల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఆందోళనలు, నిరసనలు ఉధృతం కాకుండా ఉండేందుకు వారిని ఇళ్ల వద్దనే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బానోత్ గేమా నాయక్, వర్రె మధు, బానోతు రాజన్న ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



**ప్రజాపక్షం/ములుగు:** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామానికి చెందిన పలువురి నూతన ఇందిరమ్మ ఇండ్లకు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంత ఇంటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని వర్గాల పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను మంత్రి సీతక్క సహకారంతో మంజూరు చేస్తారని గృమ ప్రవేశం చేసిన వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పొడాల ఓం ప్రకాష్, నల్లెల్ల స్వాతి, కేశెట్టి నవీన్, గజ్జెల సుస్మిత, ఎండి కుతుబుద్దీన్, సిలువేరు సాంబయ్య, గుంటోజు పావని, కోఆప్షన్ సభ్యులు కుక్కల నాగరాజు, షర్ఫుద్దీన్, మాజీ జడ్పి కోఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు సయ్యద్ షకీల్ ఆహ్మాద్, మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్, నాయకులు యాసం రవీందర్, ఓడ రాజు, గుగ్గిళ్ళ సుజన్, వీరస్వామి, గూడెపు రాకేష్, కిషోర్, మహేష్, సదయ్య, రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంపై రాజకీయం చేయొద్దు.. భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు

మోహన్ శర్మ



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లు, కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబుపై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని ఆలయ చైర్మన్ మోహన్ శర్మ అన్నారు. కాళేశ్వరం ఈవో కార్యాలయంలోని మీడియా పాయింట్ వద్ద సోమవారం ధర్మకర్తలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మోహన్ శర్మ మాట్లాడారు. సరస్వతి అంత్య పుష్కరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.34 కోట్ల నిధులతో పలు అభివృద్ధి,మౌలిక సదుపాయాల పనులు చేపట్టిందన్నారు. ఈ నిధులకు సంబంధించిన ప్రతి పని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రతిపాదనలు,తీర్మానాలు పూర్తి చేసి ఆన్‌లైన్ టెండర్ల ద్వారా పారదర్శకంగా కేటాయించబడిందని తెలిపారు. ఖర్చు చేసిన ప్రతి రూపాయికి సంబంధించిన పూర్తి లెక్కలు ప్రభుత్వ రికార్డుల్లో అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

**లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు సరస్వతి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, కాళేశ్వరం ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.నది తీరంలో టెంట్లు,చలువ పందిళ్లు,తాగునీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు,పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించామని చెప్పారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృషితో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధికి రూ.198 కోట్ల నిధులు మంజూరు చేశారని,ఇప్పటికే అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు.అలాగే దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ పర్యవేక్షణలో గత మూడేళ్లుగా ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తుల కోసం దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది పుష్కరాల 12 రోజుల పాటు నిరంతరం సేవలందించారని, తీవ్ర ఎండలను సైతం లెక్కచేయకుండా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ఆలయాలపై, దేవస్థానాలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

**బిఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాష్ట్ర సమితి**

ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేసిన మోహన్ శర్మ, టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్ర సమితి కాదు, బ్లాక్ మెయిల్ రాష్ట్ర సమితిగా మారిందని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, దేవాలయాలు మరియు భక్తుల విశ్వాసాలను రాజకీయాలకు వాడుకోవద్దని సూచించారు. కాలేశ్వరం ప్రాజెక్టు, రాష్ట్ర అభివృద్ధి పనులపై ప్రజలకు పూర్తి అవగాహన ఉందని, నిరాధార ఆరోపణలు చేసే వారి మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం, దేవాదాయ శాఖ, ఆలయ పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తలు గందెసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మంచినీళ్ల దుర్గయ్య, అశోక్, సత్యం, అడ్డూరి శ్రీధర్, సీతారాం, కుంభం పద్మ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బకాయి బిల్లులు కాజేసిన కార్యదర్శి సర్పంచ్‌లపై చర్యలు తీసుకోవాలి

మాజీ సర్పంచ్ బాబురావు



**ప్రజాపక్షం/గార్ల :** ప్రస్తుత రాష్ట ప్రభుత్వం విడుదల చేసిన గత సర్పంచులు కర్చు పెట్టిన గ్రామపంచాయతీ బాకాయిలను మద్దివంచ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లు కాజేశారని వారిపై విచారన జరిపి చర్యలు తీసుకొవాలని మద్దివంచ మాజీ సర్పంచ్ కుసిని బా బూరావు ప్రస్తుత వార్డు సభ్యులు సోమవారంనాడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సర్పంచుగా గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు బార్య పుస్తేలు ఇల్లు భూమి కుదువ పెట్టి సొంత డబ్బులతో గ్రామాభివృద్ధికి కొరకు కర్చుచేసి అప్పులపాలు అయి ఓన్నో పర్యాయాలు ప్రభుత్వానికి విన్నవించుకోగా, చాలా కాలానికి ప్రస్తుత ప్రభుత్వం 2023–24 కు సంబందించిన పాత బకాయిలను కుడా చెల్లించాలని తెలుపుతూ 681000 రూపాలు ప్రస్తుత పాలక మండలి ఖాతాలో జమచేసారు. అట్టి నిదులలో పాత బకాయిలను రికార్డు ప్రకారం చెల్లించాలని గ్రామ సభలో,పాలకవర్గ సమావేశంలో తీర్మాణం చేసారు. కానీ ప్రస్తుత మద్దివంచ సర్పంచ్,కార్యదర్శి, ఉపసర్పంచ్‌లు కలిసి పాలకవర్గంలోని వార్డు సభ్యులకు కుడా తెలియకుండా 580000 డ్రా చేసుకుని వారి సోంత ప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు గార్ల మండల ఎంపిడిఓకు పిర్యాదు చేసినా పట్టించుకు పోవడంతో సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కు,డిఎల్‌పిఓ,కు పిర్యాదు చేశామని మాజీ సర్పంచ్ బాబురావు తెలిపారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపి గ్రామం కోసం కర్చుచేసిన బిల్లులు ఇప్పించి తనను ఆదుకోవాలని కార్యదర్శి,సర్పంచ్ ఉప సర్పంచ్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు. బాబురావు చేసిన పిర్యాదు ఆరోపణల పై వివరణ కొరకు స్థానిక ఎంపిడిఓ,కార్యదర్శులను పోన్ ద్వారా పలుమార్లు సంప్రదించగా వారు స్పందిచలేదు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి : సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. సోమవారం, మండలంలోని, నెల్లుట్ల గ్రామంలోని జూన్ 1 నుండి 5వ తేదీ వరకు, జరిగే, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, రైతులు, ఉపాధి హామీ కూలీలు, మహిళలతో, భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ, ప్లాస్టిక్ నిర్మూలనకై, గ్రామ ప్రజలు, సహకరించాలని, గ్రామ ప్రజలు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు ప్లాస్టిక్ ప్లేట్లు వాడకుండా, స్టీల్ గ్లాసులను, మట్టి పాత్రలను, పేపర్ సంచులు, గోన సంచులను, వాడవలనని వారికి సూచించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల, భవిష్యత్తులో భారీ తరాలకు, తీవ్రమైన అనారోగ్య పాలు అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్, దామెర కావ్య ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, బి.అనిల్, రాజు, చెరుకు అజయ్ కుమార్, నల్ల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం, జూన్ 1తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు, జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, సర్పంచ్ చీటకోరు సర్పంచ్ ఆధ్వర్యంలో, పర్యావరణ పరిరక్షణకై అవగాహన ర్యాలీ భారీ ఎత్తున వారు నిర్వహించారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ, పర్యావరణను రక్షించడం మనందరి బాధ్యతని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్, బస్వాగాని లలిత, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కల్లె వెంకటేష్, కంతి భాగ్య, ఏంద్రా సంధ్య కొండ వాని గ్రామపంచాయతీ కార్యదర్శి కదిరి భాష, ఆశా వర్కర్ సందెన రమ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని టస్సర్ కాలనీలో సోమవారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంతి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మండలకేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు పరమరాజ్యుల శివకుమార్ కూతురు,కుమారుని వివాహం జరగగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మహాదేవపూర్‌కు వచ్చిన సందర్భంగా నూతన వధూవరులు కూతురు భవాని అజయ్ కుమార్,కుమారుడు జయసాయి సుమలను శుభాకాంక్షలు తెలిపి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,ఉప సర్పంచ్ శ్రీజ సంతోష్,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రూ.1.03 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.30వ డివిజన్ బాలసముద్రం వెహికల్ షెడ్ ప్రాంతంలో రూ.71 లక్షల వ్యయంతో చేపట్టనున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీనివాస కాలనీలో రూ.32 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, రహదారుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రతి ప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం రూ.1.03 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా, పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/తాడ్వాయి:**అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడారం ఆర్టిసి బస్టాండ్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడారం బస్టాండ్ సమీపంలో 30 నుండి 35 సంవత్సరాల వయస్సు గల యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడాని, మృతుడి ఎడమ చేతి మీద కీర్తి ప్రియ, కుడి చేతి మీద కోమల, దురా ప్రసాద్ అని పచ్చబొట్టు కలవని, మృతుడి శవాన్ని శవ పరీక్ష నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు నార్లాపూర్ పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే 871 267 0131, 8712670132 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

## బాస్కెట్‌బాల్ క్రీడలో జాతీయస్థాయిలో రాణించాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**క్రీడాకారులు బాస్కెట్‌బాల్ క్రీడలో జాతీయస్థాయిలో రాణించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరి ముల్లంగి ప్రతాప్‌రెడ్డి సూచించారు. సోమవారం అండర్16 బాస్కెట్‌బాల్ జిల్లా స్థాయి బాలబాలికల జట్ల ఎంపిక స్థానిక జూనియర్ కళాశాల బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎంపికకు వచ్చిన క్రీడాకారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ బాస్కెట్‌బాల్ అంటేనే మానుకోటకు పెట్టింది పేరని ఆ పేరును చిరస్థాయిగా నిలబెట్టాల్సిన బాధ్యత యువ క్రీడాకారులు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 5,6,7 తేదీల్లో భూపాలపల్లి జిల్లాకేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ చంద్రన్న, జిల్లా అధ్యక్షులు మొగిలి ప్రసాద్‌రెడ్డి, సెక్రటరి వెలిశాల కుమార్, విజయపాల్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు మోహన్, నిరంజన్, ఉమేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఓ భరోసా

**ప్రజాపక్షం/గూడూరు;** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయంతో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మాజీ సర్పంచ్ కట్ల విష్ణు అన్నారు.గూడూరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి మంజూరైన రూ 1.60,000 చెక్కును తాటి రెడ్డి రాఘవరెడ్డికి మాజీ సర్పంచ్ కట్ల విష్ణు అందజేశారు. ఈసందర్భంగా కట్ల విష్ణు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లబ్దిదారులకు తొందరగా అందజేయడం జరుగుతుందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని అవసరమైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ శివ మాజీ సర్పంచ్ జరుపుల ఈర్య నాయక్ పాల్గొన్నారు.

# వరి కొయ్యల దగ్ధం వద్దు

### వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్

**ప్రజాపక్షం/గూడూరు;**పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణానికి వ్యవసాయ భూముల సారానికి తీవ్ర నష్టం కలుగుతుందని గూడూరు వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ హెచ్చరిస్తున్నారు.కొంత మంది రైతులు పొలాలను త్వరగా సిద్ధం చేసుకునేందుకు వరి కొయ్యలను దహనం చేస్తున్న ప్పటికి దీని వల్ల దీర్ఘకాలికంగా అనేక ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని సూచిస్తున్నారు.వరి కొయ్యలను కాల్చినప్పుడు పెద్ద మొత్తంలో పొ గతో పాటు హానికర వాయువులు వాతావరణంలోకి విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుంది. దీంతో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు గర్భిణీలు ఈ కాలుష్య ప్రభావానికి ఎక్కువగా గురవుతారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.అలాగే దహనం కారణంగా నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు నశించి సేంద్రియ పదార్థాల శాతం తగ్గిపోతుంది. ఫలితంగా భూమి సారం క్రమంగా తగ్గి భవిష్యత్ పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుంది.అదనంగా నియంత్రణ లేకుండా మంటలు వ్యాపిస్తే సమీప పొలాలు చెట్లు విద్యుత్ స్తంభాలు తదితరాలకు నష్టం కలిగే ప్రమాదం కూడా ఉంది.వరి కొయ్యలను కాల్చకుండా నేలలో కలపడం పశువుల మేతగా వినియోగించడం కంపోస్ట్ లేదా బయోగ్యాస్ తయారీకి ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను రైతులు అవలంబించాలని వ్యవసాయ శాఖ అధికారి సూచిస్తున్నారు.పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి సారిన్ని కాపాడేందుకు రైతులు వరి కొయ్యల దహనానికి దూరంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలలో వరి కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్స్,కొనుగోలు కేంద్రాలు కుమ్మక్కై రైతుల నుండి బస్తాకు మూడు కేజీల కటింగ్ పెడుతున్నారని, ఇది రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని రైతులను కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, లేకపోవడంతో రైస్ మిల్లర్స్ రైతుల రక్తాలను జలగలా గా పిండి పీడిస్తున్నారని, కొనుగోలు కేంద్రాలలో ఎగుమతి పేరుతో దోపిడీ, దిగుమతి పేరుతో దోపిడీ, వెయిటింగ్ చార్జీలతో దోపిడీ చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజు చేస్తానని రైతును రాజు చేయడమే మా లక్ష్యమని ప్రభుత్వం చెప్తుంది. కానీ ప్రభుత్వంలో పని చేస్తున్నటువంటి అధికారులు మాత్రం దళారులకు, బ్రోకర్లకు, మోసగాళ్లకు వత్తాసు పలుకుతున్నారని, ప్రభుత్వ అధికారులు, పౌరసరఫరాల అధికారులు తక్షణమే ఈ దోపిడీని అరికట్టకపోతే లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వరుసగా ధర్నాలు నిరసన కార్యక్రమాలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరావత్ సుభాష్ నాయక్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు

# అటవీ సంపద పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

### రేంజ్ అధికారి ప్రసాదరావు

**ప్రజాపక్షం/గూడూరు;** అటవీ సంపద పరిరక్షణ ప్రత్యేక కార్యాచరణసేపడతామని నూతన రేంజ్ అధికారి ప్రసాద్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు అటవీ రేంజ్‌కు నూతన రేంజ్ అధికారిగా ప్రసాదరావు సోవవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది అటవీశాఖ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. ఇప్పటివరకు గూడూరు రేంజ్‌లో విధులు నిర్వహించిన రేంజ్ అధికారి సురేష్ బదిలీపై మహబూబాబాద్ రేం జ్‌కు వెళ్లగా భద్రాది కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు రేం జ్‌లో సేవలందించిన ప్రసాద రావు బదిలీపై గూడూరుకు వ చ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రసాదరావు మా ట్లాడుతూ గూడూరు రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాల స ంరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.అటవీ భూ ములు ఆక్రమణలు అక్రమ కలప రవాణా వన్యప్రాణుల వే ట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం చేపడుతున్న హరితహారం అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అటవీ చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో పర్యావరణ పట్ల చైతన్యం తీసుకురావడానికి చర్యలు చేపడుతామని చెప్పారు. గూడూరు రేంజ్ పరిధిలో అటవీ సంపద అభివృద్ధి వన్యప్రాణుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణకు సమిష్టి కృషితో ముందుకు సాగుతామని నూతన రేంజ్ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనులు కల్పించాలని మహిళా కూలీలు వినతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ మహిళా కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మగులోజుల శారద ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ యాసం లావణ్యను కలిసి తమకు వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలని మహిళా కూలీలు కోరారు. దీనిపై స్పందించిన ఎంపిడిఓ, ఇజిఎస్ మండల అధికారి(ఎపిఒ) జాకబ్‌తో మాట్లాడి కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే సాంకేతిక లోపాల కారణంగా పని ప్రదేశం నమోదు కాలేదని అధికారులు వివరించగా, సమస్యను వెంటనే పరిష్కరించి ఒక మేట్‌ను నియమించడం లేదా కూలీలలో ఒకరిని మేట్‌గా ఎంపిక చేసి సెల్‌ఫోన్ ద్వారా వివరాలు అప్‌డేట్ చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో తోట సారమ్మ, తోట ప్రమీల, బేతెల్లి లక్ష్మి, వద్దే సాంబలక్ష్మి, అనిత, మహిళా కూలీలు పాల్గొన్నారు.

## మిల్స్ కాలనీ నూతన సిఐని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు..



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ సిటీ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా సిఐగా బాధ్యతలు స్వీకరించిన కర్రె స్వామికి పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానం చేసి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏమైనా న్యాయ సహాయంకు సంబంధించి కేసులు ఉంటే తీసుకురమ్మని వారికి తగు న్యాయ సహాయం చేస్తామని, ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు మీ దృష్టిలో ఉన్న మాకు తెలియజేయండని సిఐ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుపట్ల సాయి(కంటెస్టెడ్ కార్పొరేటర్), వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమ లక్ష్మి, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ గిరి పుష్పక్క, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ ఏలియా బదిలీ

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించి జనగామ జిల్లా జఫర్గఢ్ మండలానికి బదిలీపై వెళ్తున్న సింగారపు ఏలియాను సోమవారం ఎస్ఐ ముత్యం రాజేందర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులు బదిలీ అనేది సర్వసాధారణం అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ సంపత్, సుమన్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలలో ప్రతీ ఒక్కరి సేవలు అమూల్యం

### దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్




**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:**ప్రముఖ పుణ్య క్షేత్రమైన కాళేశ్వరంలో12 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన సరస్వతి అంత్య పుష్కరాలు సోమవారం విజయవంతంగా పూర్తయ్యాయని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యార్ తెలిపారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం పుష్కరాల నిర్వహణలో విశేషంగా కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 12 రోజులుగా నిరంతరాయంగా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరి సేవలు అమూల్యమని ప్రశంసించారు. చిన్నపాటి పిర్యాదు కూడా రాకుండా పుష్కరాలను సమర్థవంతంగా నిర్వహించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని,వారి అంకితభావానికి ధన్యవాదాలు తెలిపారు.ఒక శాఖ అని కాకుండా అన్ని శాఖలు, మీడియా, పోలీస్, పరిశుభ్రత కార్మికులు,వ్యర్థాల నిర్వహణలో పాల్గొన్న సిబ్బంది అందరికీ ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరి సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ని ద్రాహారాలు మానుకుని నిరంతర పర్యవేక్షణతో భక్తులకు ఎ లాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె వి వరించారు. వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తిగా అమ్మవా రి,స్వామివారి దర్శనం చేసుకుని క్షేమంగా తిరిగి వెళ్లారని తెలిపారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో గోదావరి పుష్కరాలను కూడా మరింత వైభవంగా నిర్వహించాలని, ఈ అనుభవాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ విజయాన్ని ఆదర్శం గా తీసుకుని మరింత మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, దేవాదాయ శాఖ ఆర్జేడీ రామకృష్ణా రావు, డిప్యూటీ కమిషనర్ సునీత జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ముగింపు వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు**

కాళేశ్వరం క్షేత్రంలో 12 రోజుల పాటు కొనసాగిన సరస్వతి అంత్య పుష్కరాలు ముగింపు వేడుకల్లో సోమవారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి, రామగుండం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ చైర్మన్ మోహన్ శర్మ, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, దేవస్థానం పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ జైలులో ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవం




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జాతీయ న్యాయ సేవాదికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రదాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి బి. దీప్తి సెంట్రల్ జైలు కంది నందు ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ సదస్సు నిర్వహించారు. ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొని పోగాకు ,పోగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సామాజిక ,ఆర్థిక దుష్పరిణామాలపై ఖైదీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పోగాకు వినియోగం క్యాన్సర్ గుండె జబ్బులు ఉపిరితిత్తుల వ్యాదులు వంటి అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత పోగాకు వ్యసనానికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే పోగాకు నియంత్రణ చట్టాల గురించి వివరించారు. ఈ సదస్సు నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న చెరకల్లా ,గదులు, వంట గది ,బాత్రూంలు ,ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. అన్ని బ్యారక్లను క్షుణ్ణంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు సదుపాయాలు అన్ని అందిచేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌ను తెలియజేశారు. వారికి సమయానికి బైల్స్ ,ములాఖత్ అందుతున్నాయ అని అన్నారు. కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పోందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం ఉన్న రూమ్ ,జైల్లో ఉన్న లిగల్ ఎయిడ్ క్లినిక్ కూడ పరిశీలించారు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి బి.దీప్తి జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగణనను పకడ్బందీగా నిర్వహించాలి

### తహసీల్దార్ అశోక్

**ప్రజాపక్షం/కొండాపూర్ :**కొండాపూర్ మండలం మహోమ్మదాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమంలో కొండాపూర్ తహసీల్దార్ అశోక్ సోమవారం పాల్గొని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందరిస్తు పగడ్బందీగా పొరపాట్లు జరగకుండా వివరాలను సేకరించాలని ఎన్యుమరేటర్ లకు సూపర్వైజర్లకు సూచించారు. ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు అందించేందుకు ప్రజలందరూ తమ కుటుంబ వివరాలను తెలియజేస్తు అధికారులకు సహకరించాలని కోరారు. తహసీల్దార్ అశోక్‌తో గ్రామ సర్పంచ్ నీలి సంగమేశ్వర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభా పురస్కారాలకు విశ్వబ్రాహ్మణ విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు, ప్రతిభా పురస్కారాల కన్వీనర్, వోపా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ రెడ్డి కాలనీ లోని వోపా కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో చర్చించి పై నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. 2026 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ,విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు దరఖాస్తుతో పాటు, మార్కుల సర్టిఫికెట్,బోనఫైడ్ లేదా కండక్ట్ సర్టిఫికెట్,క్యాస్ట్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు 9440313745 నెంబర్ కు వాట్సాప్ ద్వారా ఈ నెల 10 వరకు పంపాలన్నారు. గడువులోగా అందిన దరఖాస్తులలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు పారితోషికం, ప్రశంసా పత్రం అందించి శాలువాతో ఘనంగా సత్కరించనున్నట్లు వారు తెలిపారు. అవసరాన్ని బట్టి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వబడతాయని, ప్రతిభా పురస్కారాల ఎంపికలో కమిటీదే తుది నిర్ణయమన్నారు. ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థుల వివరాలు, పురస్కారాలు ఇచ్చే తేదీ, వేదిక త్వరలో వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వోపా రాష్ట్ర ముఖ్య సలహాదారులు చొల్లేటి కృష్ణమాచార్యులు గారు, వోపా ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు సంగోజు మోహన్,ఉపాధ్యక్షులు ఆకోజు సురేందర్ రావు, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు,బాధ్యులు శ్రీరామోజు నాగసోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనూమకొండ జిల్లా గోపాలపురం నుండి బీమారం కు వెళ్లే రహదారిలో సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ నుండి అరుణోదయ కాలనీ నాలుగు వరకు వీధి లైట్లు లేకపోవడం వల్ల చీకటిగా ఉండి ఆ మార్గం గుండా ప్రయాణించేవారు భయభ్రాంతులకు గురి అవుతున్నారని అరుణోదయా కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో వరంగల్ నగర పాలక సంస్థ కార్యాలయం లోని ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు రోడ్డు విస్తరణలో భాగంగా గతంలో ఉన్న స్తంభాలను తొలగించి విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ అధికారులు కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారని ఆ స్తంభాలకు రెండు వైపులా వీధిలైట్లు లేకపోవడం మూలాన చీకటిగా ఉంటుందని ముఖ్యంగా ఉదయం పూట వాకింగ్ కి,వేరే పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా కుక్కలు రోడ్లపైనే చీకటి లో ఉండడం జరుగుతుందని కావున సంబంధిత అధికారులు తక్షణమే సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ నుండి భీమారం వెళ్లే దారిలో అరుణోదయ కాలనీ వరకు రెండు వైపులా పెద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని తెలిపారు.అరుణోదయ కాలనీ 1 లో వీధి కాలువలు ఏర్పాటు, అసంపూర్తిగా ఉన్న 1ఏ,1బీ రోడ్స్ ను సిసి రోడ్ మంజూరు చేయాలని, అరుణోదయ కాలనీలో చెత్త చెదారం శుభ్రం చేయాలని విడివిడిగా ఆయా ఫిర్యాదులలో పేర్కొన్నారు. అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ అధ్య క్షులు నల్లూరి మధు, ప్రధాన కార్యదర్శి జాటోత్ రతన్ సింగ్, గౌరవ అధ్య క్షులు పోరిక రాజారాం నాయక్, ప్రచార కార్యదర్శి కామిడి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జూన్ 1 నుండి 12 వరకు కార్యక్రమాలు

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరనలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ డీఎఫ్ఓ జోజి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, డిఏఓ దేవ కుమార్ తో కలిసి కలెక్టరేట్ కార్యలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్యావరణ కార్యక్రమాల నిర్వహణ, కార్యచరణ ప్రణాళిక, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపు చర్యల పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జూన్ 1 నుంచి 12 వరకు జిల్లా వ్యాప్తంగా మొక్కల నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలు, విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రకృతి సంరక్షణ పై చర్చా వేదికలు, స్వచ్చత కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్చమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ ఆఫీసర్స్, వ్యవసాయ, వైద్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్మికులు ఎంపిడిఒ వెంకటలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలని, ప్రమాదం జరిగి మరణించిన సిబ్బందికి రూ. 20ల నష్టపరిహారం, కుటుంబ సభ్యులో ఒకరికి ఉద్యోగం, ఆర్మికులందరికి రూ. 10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ఉన్నారు.

## పెద్ద శంకరంపేట తహసీల్దార్‌గా నారాయణ

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** పెద్ద శంకరంపేట మండల నూతన తహసిల్దార్‌గా నారాయణ సోమవారం బాధ్యతను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టరేట్ లో సూపర్డెంట్‌గా విధులు నిర్వహించానని ప్రస్తుతం పెద్ద శంకరంపేట తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించనని తెలిపారు. ఇక్కడ ఇంచార్జ్ తహసిల్దార్ గా కొనసాగిన ప్రభుదాస్ ప్రస్తుతం ఇంచార్జ్ డిప్యూటీ తాహసిల్దారుగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### భారతీయ కిసాన్ సంఘ్

**ప్రజాపక్షం/కొండాపూర్:** భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా సమావేశం జిల్లా సంగారెడ్డి జిల్లా కార్యాలయం లో సోమవారం అద్యక్షులు నరసింహారెడ్డి అద్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రైతుల సమస్యలు ఖరీఫ్ సీజన్ సన్నద్దత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలను ఏకగ్రీవంగా అమోదించారు. సమావేశంలో జొన్నలు, ఇతర దాన్యాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా అదికారులు చర్యలు చేపట్టాలని కోరారు. జొన్నల కొనుగోలు కేంద్రాల్లో అమలు చేస్తున్న బయోమెట్రిక్ ( వేలిముద్ర) విదానం కారణంగా రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సివస్తుందని వెంటనే ఆ విదాన్నాన్ని తొలగించి ఓటీపీ విదానంలో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు యురియా , డీఏపి ఎరువులను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాని కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లలో రైతులు ఏ పంటలు సాగు చేయాలో స్పష్టమైన ప్రకటనను విడుదల చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు ,కృష్ణారెడ్డి, జిల్లా ఉపాద్యాక్షులు నర్సింహారెడ్డి ,సదాశివపేట అద్యక్షులు మొగులయ్య, సలహాదారులు, మురళీధర్ రెడ్డి, వీరన్న పటేల్ ,రాజశేఖర్ రెడ్డి ,నవాజ్ రెడ్డి, అందోల్ రామకృష్ణారెడ్డి, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30 (ఎ) యాక్ట్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జూన్ 1 వ తేది నుండి 30 వరకు నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు,. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ,వివిద సంఘాల నాయకులు, పోలీసు ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు ,రస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిదులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబదిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రజా సమస్యలు ప్రశ్నించేందుకే టిఆర్ఎస్




**ప్రజాపక్షం/మెదక్ :** తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహింస్తున్న జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని వెల్కమ్ బోర్డు దగ్గరనుంచి స్థానిక పోస్ట్ ఆఫీస్ వరకు మెదక్ జిల్లా ఇంచార్జ్ చంద్రశేఖర్, మెదక్ నియోజకర్గ ఇంచార్ బట్టి అజయ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆటో ర్యాలీని నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు నరేంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో ప్రజలకు జరుగుతున్న అన్యాయలు, అభివృద్ధిని ప్రజా గోంతుకై ప్రశ్నిచేందుకే రాష్ట్రం లో తెలంగాణ రక్షణ సేన పార్టీని కల్వకుంట్ల కవిత ఆవిర్భావం చేసిందని పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అవినీతి పేరుకుపోయిందని ప్రజలు అనేక సమస్యలకు గురై అధికారుల చుట్టు ప్రజా ప్రతినిధుల చుట్టు ప్రదక్షణాలు చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి వారికి బుద్ధి చెబుతూ సమసమాజ నిర్మాణం లో భాగంగా సమస్యలు ఎక్కడున్నా ప్రశ్నించడమే కాకుండా పరిష్కరించే వరకు మా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ బట్టి అజయ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇంచార్జ్ చంద్రశేఖర్, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గణేష్, టౌన్ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కేవల్ నందకిషోర్, స్టూడెంట్ వింగ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు జునేద్, పిల్లికోటల రమేష్ పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అనంత్ రెడ్డి



**ప్రజాపక్షం /కొండాపూర్:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల రామారావు ను కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి హైదరాబాద్ లోని కేటీఆర్ నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి తో కేటీఆర్ పలు అంశాలపై చర్చించారని సమాచారం, తెలుసుకున్నారు. అనంత్ రెడ్డి చేసే సమాజిక సేవను కొనియాడుతూ అభినందించారు. గుంతపల్లి గ్రామాభివృద్ధికి తన వంత సహకారం అందిస్తానని కేటీఆర్ తెలిపినట్లు అనంత్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యకలాపాలలో మరింత చురుకుగా పాల్గొనాలని జరగబోయే ఎన్నికలలో కష్టపడి పని చేసి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చుకుందామని అన్నారు. కష్టపడవారికి భవిష్యత్‌లో మంచి అవకాశాలను పార్టీ ఇస్తుందని అన్నారు. అనంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నుండి భవిష్యత్ లో మంచి అవకాశాలు వస్తాయని ఆశీర్వదించినట్లు అనంత్ రెడ్డి తెలిపారు.

## పేద ప్రజల వ్యతిరేకి బిజెపి ప్రభుత్వం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పేద ప్రజల వ్యతిరేక ప్రభుత్వం బిజెపి అని నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డిజిల్ గ్యాస్ ధరలు పెంచినందుకు, 29 ఉన్న కార్మిక చాట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసి కార్మిక హక్కులను కాలరాసినందుకు ఎంసిపిఐ(యూ) పార్టీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ రంగసాయిపేట, కరీమాబాద్ ఏరియా కార్యదర్శులు కిలా వరంగల్ ఎంఆర్ఓకు ధరలు తగ్గించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా సుంచు జగదీశ్వర్ మాట్లాడుతూ పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరగడం వలన రవాణా చార్జీలు పెరుగుతాయి. ధరలు నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. పేద ప్రజలు ఉపాధి లేక పేద ప్రజలకు కొనే శక్తి తగ్గుతుందని, యువతకు ఉద్యోగాలు లేక చెడు మార్గాన్ని ఎంచుకుంటున్నారన్నారు. కావున డిజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించి యువతకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమలో రంగసాయిపేట ఏరియా కార్యదర్శి గణిపాక ఓదెలు, కరీమాబాద్ ఏరియా కార్యదర్శి ఐతం నగేష్, జిల్లా కమిటీ సభ్యులు అప్పనపురి నరసయ్య, మాలి ప్రభాకర్, రాయినేని ఐలయ్య, రఫీ, రమేష్, రమ, పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల అరెస్టులు దారుణం

**ప్రజాపక్షం / గంగాధర :** గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం దారుణమని వెంకటాయపల్లి గ్రామ మాజీ సర్పంచు శ్రీమల్ల మేఘరాజు అన్నారు. అప్పులు చేసి గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు, సంఘ భవనాలు కట్టించామని మన ఊరు మన బడికి సంబంధించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్డిఎఫ సిడిఎఫ్, డిఎంఎఫ్టి బిల్లుల కోసం సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా బిల్లులు మంజూరు చేయడం లేదని కేంద్ర, రాష్ట్ర నిధులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు కొందరు ఆత్మహత్యలు చేసుకోగారెస్ట్ చేసి గంగాధర పోలీస్ స్టేషన్ లో ఉంచారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నెక్కొండ:** గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.50 కోట్ల వేతన బడ్జెట్ కేటాయింపును స్వాగతిస్తున్నామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియూ అనుబంధం) పేర్కొంది. ఈ మేరకు సోమవారం నెక్కొండ ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని, పంచాయతీ సిబ్బందిని రెండవ పిఆర్‌సిలో గుర్తించాలని, జివో నెంబర్ 51లోని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరిలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించి, బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్రంలోని 12,790 గ్రామ పంచాయతీలో సుమారు 53వేల మంది ఉద్యోగులు, కార్మికులు గ్రామాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సంక్షేమ సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కేటగిరిల పంచాయతీ ఉద్యోగులను రెండవ పిఆర్‌సి పరిధిలోకి తీసుకురావడంతో పాటు, ప్రతి కార్మికుడికి రూ.10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద కోట్ల గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఈదునూరు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో నాగారం విద్యార్థి ప్రతిభ


### ఓబిసి కేటగిరిలో 206వ ర్యాంక్ సాధించిన హర్షవర్ధన్



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కూరపాటి హర్షవర్ధన్ జేఈఈ అడ్వాన్స్‌డ్..2026 ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. కూరపాటి చంద్రశేఖర్, మంజుల దంపతుల కుమారుడైన హర్షవర్ధన్ ఓబిసి కేటగిరిలో ఆల్ ఇండియా 206వ ర్యాంక్ కామన్ లిస్ట్‌లో 1210వ ర్యాంక్ సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. ఇప్పటికే జేఈఈ మెయిన్స్‌లో 99.87 పర్సంటైల్‌తో పాటు ఓబిసిలో 397వ ర్యాంక్ సాధించిన ఆయన, తాజాగా అడ్వాన్స్‌డ్‌లోనూ ప్రతిభ చాటుకున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీపడిన ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో హర్షవర్ధన్ సాధించిన ర్యాంక్‌తో ప్రముఖ ఐఐటీల్లో కంప్యూటర్ సైన్స్ సీటు పొందే అవకాశాలు ఉన్నాయని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. హర్షవర్ధన్ విజయంపై గ్రామస్తులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విజయంతో నాగారం గ్రామానికి మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు.

# రైతు ప్రభుత్వం అంటే..రైతులపై కేసులు పెట్టడమేనా..?

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/కరీంనగర్:** చొప్పదండి నియోజకవర్గంలో రైతులపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అక్రమ కేసులు నమోదు చేయిస్తూ వారిని ఏడిపిస్తున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు ప్రభుత్వం అంటే..రైతులపై కేసులు పెట్టడమేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.చొప్పదండి ఎమ్మెల్యే సత్యం రైతుల మీద పగపడుతున్నారని ఆరోపించారు. దమ్ముంటే ధాన్యం కొనుగోలు పై చర్చకు రావాలని ఎమ్మెల్యే సత్యం కు సవాల్ విసిరారు. పగలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే రైతులు నిలదీస్తారని రాత్రి వేళ...దొంగల్లాగా వచ్చి కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నారని ఆరోపించారు. కేవలం రీల్స్ కొరకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. లారెక్కి స్టంట్లు చేస్తున్నారు తప్ప రైతులకి ఒనగూర్చింది ఏమీ లేదన్నారు. దమ్ముంటే నాపై కేసు పెట్టండి కానీ ఏమి తెలియని ప్రజలకు అన్నం అందిస్తున్న రైతులపై కేసులు పెట్టకండనీ పోలీసులకు విజ్ఞప్తి చేసారు.ధాన్యం కొనుగోలు చేయమని విజ్ఞప్తి చేసే రైతులను ఎమ్మెల్యే బెదిరింపులకు గురి చేస్తున్నారని, పెట్టారనీ ఆవేదన వ్యక్తం చేసారు.చొప్పదండి లో నియంత పాలన కొనసాగుతుందన్నారు. స్తంబంపల్లి కరుణాకర్ అనే యువకునిపై అక్రమ కేసులు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టారని వరన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో సర్వేయర్ బదిలీ

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మండల సర్వేయర్ కుశాల్ కుమార్, ఇటీవల బదిలీపై పర్వతగిరి మండలానికి వెళ్లిపోవడంతో సర్వేయర్ పోస్టు ఖాళీగా మారింది. దీనితో భూముల కొలతలు, హద్దుల నిర్ధారణ, రెవెన్యూ సంబంధిత సర్వే పనులు నిలిచిపోవడంతో రైతులు, భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం నెక్కొండ మండలానికి కొత్త సర్వేయర్‌ను ప్రభుత్వం ఇంకా నియమించకపోవడంతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పేరుకుపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సర్వేయర్‌ను నియమించి రెవెన్యూ సేవలను సజావుగా అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్ సునీత ఆర్థిక సహాయం

### 50 కిలోల బియ్యం అందజేత

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని మంద్రుగూడెం గ్రామానికి చెందిన పెసరి వీరమల్లు మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ పరామర్శించారు.సోమవారం మృతిని కుటుంబానికి తన వంతు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. వారి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం వారి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని సర్పంచ్ తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి నాయకలు బీరం శ్రీపాల్‌రెడ్డి ఎండి రసూల్ సత్యం చీరబోయిన కుమార్ సునిల్ గోనె శోభన్ ఓర్సు రాజేందర్ చాంద్‌పాషా తదితరులు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇంటి సొంతింటి కల సాకారం

**ప్రజాపక్షం/గూడూరు:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సోంతింటి కలలు నిజమవుతున్నాయని గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ప్రత్యేక చొరవతో గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు అబ్దిదారురాలు రాచర్ల కృష్ణకుమారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి సోమవారం సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడాన్ని పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథ కం ద్వారా అనేక కటుంబాలు స్థిర నివాసం పోందూతూ ఆనందం గా జీవిస్తున్నారని తెలిపారు.ప్రజాస సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నకాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో సత్యనారాయణ ఉపసర్పంచ్ చంటి స్వామి నాయకులు బీరం శ్రీపాల్ రెడ్డి పాల్గోన్నారు.